# బోధనా పథక రచన

1. లక్ష్యాల ఆధారంగా విద్యార్థుల అభ్యసన అనుభవాల ప్రాతిపదికగా వారిలో ఆశించిన ప్రవర్తనలో మార్పునకు దోహదపడే పథకాన్నేమంటారు?

జ. బోధనాప్రణాళిక

2. పాఠ్య ప్రణాళిక అనేది ఓ పీరియడ్ కార్యక్రమాల ద్వారా తరగతి గదిలో మనం పొందబోయే ఫలితాల వివరణ పట్టిక అని చెప్పినవారు?

జ. బోసింగ్

3. తరగతిలో పాఠం బోధించడానికి తీసుకునే సమయాన్ని బోధించే పద్ధతిని నిర్ణయించేది?

జ. విద్యార్థుల సంఖ్య

4. పాఠశాల పని దినాలు, సెలవు దినాలు, ఆ విద్యా సంవత్సరంలో కేటాయించిన పీరియడ్లు, వంటి వాటిని దృష్టిలో ఉంచుకొని తయారు చేసే ప్రణాళిక?

జ. వార్షిక పథకం

5. ఓ సంవత్సర కాలంలో విద్యార్థుల ప్రవర్తనలో ఆశించిన మార్పులను తీసుకొని వచ్చి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చడానికి వివిధ అభ్యసనానుభవాల్ని కల్పించి, దశల వారీగా నిర్వహించి మూల్యాంకనం చేసుకుంటూ మొత్తం సిలబస్‌ను నెలల వారీగా పూర్తి చేసే పథకమే?

జ. వార్షిక పథకం

6. ఓ విద్యా సంవత్సరం కోసం సిద్ధం చేసుకునే పథకాన్ని ఏమంటారు?

జ. వార్షిక ప్రణాళిక

7. పాఠశాల కార్యక్రమాలు సక్రమంగా జరుపడానికి రూపొందించే ప్రణాళిక?

జ. వార్షిక ప్రణాళిక

8. వార్షిక ప్రణాళికను ఎప్పుడు తయారు చేస్తారు?

జ. విద్యా సంవత్సర ఆరంభంలోనే

9. మొత్తం పాఠ్యాంశాన్ని కొన్ని అర్థవంతమైన భాగాలుగా విభజించినవి?

జ. యూనిట్‌లు

10. వార్షిక పథకం తయారుచేసిన తర్వాత దాని ప్రతి యూనిట్‌ను బోధించడానికి ఓ ప్రత్యేక పథకాన్ని రూపొందించుకోవాలి. దీన్నేమంటారు?

జ. యూనిట్ పథకం

11. పరస్పర సంబంధం ఉన్న ఓ సుదీర్ఘమైన విషయాన్నే యూనిట్ అంటారని చెప్పిన వారు?

జ. ప్రెస్టన్

12. చాలా జాగ్రత్తగా ఎంపిక చేసి, విద్యార్థుల అవసరాలకు, అభిరుచులకు, అనుగుణంగా సంబంధాలను ఏర్పరచడానికి వేరు చేసిన విషయ భాగ బాహ్యరూపమే యూనిట్ అని చెప్పినవారు?

జ. సామ్‌ఫర్డ్

13. ఓ యూనిట్‌కు సంబంధించిన విషయంపై ఆ యూనిట్ లక్ష్యాలు సాధించడానికి వివిధ కృత్యాలు, బోధనా పరికరాలు, మూల్యాంకనా సాధనాలను పొందుపరుస్తూ తయారుచేసిన పథకమే?

జ. యూనిట్ పథకం

14. యూనిట్ పథకం అమల్లోని దశల్లో సన్నాహం లేదా ప్రేరణ అనేది ఎన్నోది?

జ. మొదటి దశ

15. పూర్వ జ్ఞానాన్ని తెలుసుకోవడం, ప్రదర్శన అనేవి ఏ ప్రణాళికలోని దశలు?

జ. యూనిట్ పథకం అమల్లోని దశలు

16. వ్యక్తిగత భేదాలను గుర్తించడానికి వీలయ్యే ప్రణాళిక?

జ. యూనిట్ పథకం

17. యూనిట్‌లను కొన్ని ఉపయూనిట్లుగా విభజించి ఉపయూనిట్‌లోని విషయ విశ్లేషణాంశాలను చిన్న భాగాలుగా విభజించి ఓ పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దానిని ఏమంటారు?

జ. పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకం

18. ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించవలసిన విధానాన్ని తెలిపే ప్రక్రియ?

జ. పాఠ్య పథకం

19. ఉపాధ్యాయుడి కార్యక్రమాలను, పాఠ్యాంశంపై అతనికి ఉన్న అవగాహనను తెలిపే పథకం?

జ. పాఠ్య పథకం

20. పాఠ్య పథకం అనేది తరగతి గదిలో ఉపాధ్యాయుడు ఆచరణలో పెట్టే క్రియాత్మక పథకమే అని చెప్పినవారు?

జ. సీబీ స్టాండ్

SAKSHI

21. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులను సాధనాలను విషయ పరిజ్ఞానాన్ని తెలుపుతూ అవి విద్యార్థుల్లో ఏ విధంగా నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి తోడ్పడతాయో సూచించే పథకమే పాఠ్య పథకం అన్నది?

జ. బోసింగ్

22. లక్ష్యాల వివరణ, విషయ సామాగ్రి, ఎంపిక, కూర్పు, పద్ధతి, విధానం, కలిగి ఉన్నదే పాఠ్యపథకం?

జ. బైనిండ్ & బైనింగ్

23. ఉపాధ్యాయుడు ముందుగానే పాఠ్య పథకాన్ని తయారు చేసుకున్నా దానికి బానిస కాడు. పాఠ్యపథక రచనకు ఉపయోగించిన కాలాన్ని అతడు తృప్తిగా సద్వినియోగం చేసుకున్న కాలంగానే చెప్పొచ్చు అన్నది?

జ. స్టీవెన్ సన్

24. పాఠ్య పథకం రచనలోని వివిధ దశలను ఎవరు వివరించారు?

జ. హెర్బర్ట్ అనే విద్యావేత్త

25. పాఠ్యపథకంలోని సోపానాలను ఏ దశలు అని పిలుస్తారు?

జ. హెర్బర్ట్ దశలు

26. పాఠ్యపథకంలోని సోపానాల్లో ఏ సోపానంలో పాఠ్యాంశం మొత్తాన్ని బోధిస్తారు?

జ. హాజరుపరచడం లేదా ప్రదర్శించడం

27. ప్రేరణ, హాజరుపరచడం లేదా ప్రదర్శించడం, సంసర్గం లేదా పోలిక మొదలైన సోపానాలు ఏ విధానంలోనివి?

జ. పాఠ్యపథకం సోపానాలు

28. ఉపాధ్యాయుడు విద్యార్థులకు బోధించిన పాఠంలోని కొత్త భావనలను పాత భావనలతో ఏ సోపానంలో పోలుస్తారు?

జ. సంసర్గం లేదా పోలిక

29. పాఠ్యపథకం లేదా పీరియడ్ పథకం రచనకు ఎన్ని సూచనలున్నాయి?

జ. 5

30. పీరియడ్ పథకం రచనలోని సోపానాలు లేదా దశలు లేదా సూచనలు?

జ. 1. సామర్థ్యాలు/ ఉపసామర్థ్యాలు 2. బోధనాభ్యసన సామగ్రి 3. బోధనాభ్యసన కృత్యాలు 4. విద్యార్థుల అభ్యాసన మూల్యాంకనం

31. ఏ సోపానంలో విద్యార్థి తెలిసిన విషయాల ద్వారా తెలియని విషయాల గురించి ఆలోచిస్తాడు?

జ. బోధనాభ్యసన కృత్యాలు

32. ఏ సోపానంలో కృత్య నిర్వహణకు సంబంధించి సూచనలు కృత్య పత్రాలను ప్రతి జట్టుకు ఇవ్వాలి?

జ. బోధణాభ్యసన కృత్యాలు

33. బోధన అంటే ఓ వ్యక్తి ప్రవర్తనను మార్చడానికి ఉపయోగించే, వ్యక్తికి, వ్యక్తికీ మధ్య జరిగే పరస్పర చర్య, 'అభ్యసనానికి కావాల్సిన ప్రేరణ, మార్గదర్శకత్వాన్ని, నిర్దేశకత్వాన్ని, ప్రోత్సాహాన్ని కలిగించేది బోధనగా వర్ణించింది?

జ. ఎన్ డి నాగి

34. బోధనా దశలు ఎన్ని రకాలు?

జ. 3 1) బోధన పూర్వ దశ 2) బోధన నిర్వహణ దశ 3) బోధనాంతర దశ

35. తరగతి కార్యక్రమాలకు సంబంధించిన దశ?

జ. బోధన పూర్వ దశ

36. ఏ దశను ప్రణాళిక దశ లేదా తయారీ దశ అంటారు?

జ. బోధన పూర్వదశ

37. లక్ష్యాన్ని నిర్ణయించి, సాధించడానికి కావాల్సిన మార్గాలు ఎన్నుకునే దశ?

జ. బోధన పూర్వ దశ

38. ఏ దశలో బోధన అభ్యసన, ఉపాధ్యాయుడు, విద్యార్థుల మధ్య పరస్పర చర్యలు జరుగుతాయి?

జ. బోధన నిర్వహణ దశ

39. విద్యార్థులు ఉపాధ్యాయుడి సామర్థ్యాన్ని తెలుసుకునే దశ?

జ. బోధన నిర్వహణ దశ

40. ఏ దశలో ఉపాధ్యాయుడు విద్యార్థుల పూర్వ జ్ఞానాన్ని పరిశీలిస్తాడు?

జ. బోధన నిర్వహణ దశ

41. ప్రత్యేక విధులు, సమస్యా నిర్ధారణ, ప్రతి చర్య అనే విధులు ఉపాధ్యాయులు నిర్వహించే దశ?

జ. బోధన నిర్వహణ దశ

42. ఉపాధ్యాయుడి బోధనలో కలిగించే ఉద్దీపనలకు విద్యార్థులు ప్రతిస్పందన చూపే విధులు?

జ. ప్రతిచర్య విధులు

43. సాంకేతిక దృక్పథంతో బోధనలోని వివిధ నైపుణ్యాలను వేటికవే ప్రత్యేకంగా విభజించి ప్రతి ఒక్క నైపుణ్యంలోని వాంఛిత ప్రవర్తనలను, అవాంచిత ప్రవర్తనలను పేర్కొని వాంఛిత ప్రవర్తనా సముపార్జించే దిశలో చేసే ప్రయత్నమే?

జ. సూక్ష్మ బోధన

44. బోధనా నైపుణ్యాల సముపార్జనలో శాస్త్రీయమైన సాంకేతిక ప్రక్రియ?

జ. సూక్ష్మ బోధన

45. సూక్ష్మ బోధనా విధానాన్ని ప్రవేశపెట్టిన ప్రొఫెసర్?

జ. ఎ. డబ్ల్యూ. డ్వైట్ ఎలెన్

46. ఎ. డబ్ల్యూ. డ్వైట్ ఎలెన్ ఏ విశ్వ విద్యాలయానికి చెందిన ప్రొఫెసర్?

జ. స్టాన్‌ఫర్డ్ విశ్వ విద్యాలయానికి

47. ఎ. డబ్ల్యూ. డ్వైట్ ఎలెన్ ఈ సూక్ష్మ బోధనా విధానాన్ని తన డాక్టోరల్ విద్యార్థియైన ఎవరి పరిశీలనల ఆధారంగా రూపొందించారు?

జ. కీత్ ఏక్‌సన్స్

48. సూక్ష్మ బోధన ఏ సంవత్సరంలో రూపొందించారు?

జ. 1963లో

49. మనదేశంలో ఏ సంవత్సరంలో సూక్ష్మ బోధన ప్రవేశపెట్టారు?

జ. 1967లో

50. సూక్ష్మ బోధన మొదటగా ఎక్కడ ప్రవేశపెట్టారు?

జ. డి.డి. తివారిచే ప్రభుత్వ ఉపాధ్యాయ కళాశాల, అహ్మదాబాద్‌లో

51. ఏ సూక్ష్మ బోధనపై ప్రయోగాత్మకంగా ప్రయోగాలు జరిపినవారు?

జ. జి.బి.షా

52. జి.బి.షా ఏ సంవత్సరంలో సూక్ష్మ బోధనపై ప్రయోగాలు జరిపారు?

జ. 1970లో

53. జి.బి.షా ఏ సెంటర్‌కి చెందిన విద్యావేత్త?

జ. బరోడాలోని సెంటర్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఫర్ ఎడ్యుకేషన్

54. సాంకేతిక ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చేందుకు ఏ ఇన్‌స్టిట్యూట్‌వారు సూక్ష్మబోధనను ప్రయోగించారు?

జ. చెన్నైలోని టెక్నికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

55. 1974లో చండీఘడ్‌లోని సాంకేతిక ఉపాధ్యాయ బోధనా కళాశాలల్లో సూక్ష్మబోధన ఓ సాధారణంగా ప్రయోగించినవారు?

జ. డా. ఎన్ ఎల్ దోసాస్

56. Modification of Teacher Behaviour Through Micro Teaching అనే గ్రంథాన్ని రచించినవారు?

జ. డా.ఎన్ ఎల్ డోసాస్(1977లో)

57. 1976లో వివిధ రకాల బోధనా నైపుణ్యాలకు మాదిరి పాఠాలను తయారు చేసినవారు?

జ. డా.బీకే పాసీ

58. Becoming Better Teaching Micro Teaching Approach గ్రంథాన్ని రచించినవారు?

జ. డా.బీకే పాసీ

59. 'సూక్ష్మబోధన తరగతి పరిమాణంలోను, కాలంలోను కుదించిన ఓ ఎదురెదురు బోధనా వ్యూహం'?

జ. డీ డబ్ల్యూ ఎలెన్ (D.W. Allen)

60. సూక్ష్మ బోధన అంటే నైపుణ్యాలను స్పష్టంగా నిర్వచించి, జాగ్రత్తగా తయారు చేసిన పాఠ్యాంశాలకు అన్వయించి, చిన్న సమూహంతో విద్యార్థులను ఐదు నుంచి పది నిమిషాల్లో బోధించి దాని ఫలితాలను వీడియో టేపుల ద్వారా పరిశీలించడానికి అవకాశం కల్పించి, అనుమతిస్తూ బోధనాసాంకేతిక సాధనం అని నిర్వచించింది?

జ. ఆర్ ఎన్ బుష్

61. సూక్ష్మ బోధన ఓ ఉపాధ్యాయుడు చిన్న పాఠ్యాంశాన్నే తీసుకొని అయిదు మంది విద్యార్థులకు అయిదు నుంచి పది నిమిషాల సమయంలో కుదించి బోధించే ఎదురెదురు వ్యూహ రచన?

జ. ఎల్.సి. సింగ్ (1977లో)

62. తక్కువ మంది విద్యార్థులకు తక్కువ సమయంలో నిర్దేశిత బోధనానైపుణ్యాన్ని వినియోగించి ఉపాధ్యాయ విద్యార్థులు ఓ భావాన్ని బోధించే శిక్షణా పద్ధతి?

జ. బీకే పాసి అండ్ లలిత్ ఎంఎస్

63. నియంత్రిత పరిస్థితుల్లో ఓ బోధనా ప్రవ ర్తన మీద కేంద్రీకరించడానికి నియంత్రించే బోధనా విధానమే సూక్ష్మ బోధన అని నిర్వచించినవారు?

జ. ఎలెన్ అండ్ ఈవ్

64. సూక్ష్మ బోధన అనే పదం ఉపాధ్యాయ విద్యార్థుల నిష్పాదనను సరళీకరించిన పరిసరాల్లో తరచుగా క్లోజ్ సర్క్యూట్ టెలివిజన్‌ను ఉపయోగించి వెనువెంటనే పరిపుష్టినందించే ప్రక్రియని నిర్వచించింది?

జ. మెక్ అలెన్, యుర్విన్

65. సూక్ష్మబోధన ద్వారా అభివృద్ధి చేయాల్సిన అంశాలను ముఖ్యంగా మూడు దశలుగా విభజించింది?

జ. జె.సి. క్లిఫ్

66. సూక్ష్మ బోధనలోని మూడు దశలు?

జ. 1) జ్ఞాన సముపార్జన దశ 2) నైపుణ్య సముపార్జన దశ 3) బదిలీ దశ

67. ఛాత్రోపాధ్యాయులు వారి పర్యవేక్షకుల/అద్యాపకోపధ్యాయులచే ప్రదర్శనా నైపుణాన్ని పరిశీలించడం ఏ దశలో జరుగుతుంది?

జ. జ్ఞాన సముపార్జన దశ

68. ఛాత్రోపాధ్యాయులు వారి పర్యవేక్షకులు బోధించిన ప్రదర్శనా నైపుణ్యాన్ని చర్చించి విమర్శనాత్మకంగా విశ్లేషించడం సూక్ష్మ బోధన ఏ దశలో జరుగుతుంది?

జ. జ్ఞాన సముపార్జన దశ

69. ఛాత్రోపాధ్యాయులు సూక్ష్మ బోధన కోసం పథకాన్ని తయారు చేసి దీని ఆధారంగా పుణఃపథకాన్ని తయారుచేసి పునఃబోధన జరిపి ఎన్నుకొన్న బోధన నైపుణ్యంలో ప్రావీణ్యం పెరుగే దశ?

జ. నైపుణ్య సముపార్జన దశ

70. సూక్ష్మ బోదన ద్వారా అన్ని బోధనా నైపుణ్యాల్లో ప్రావీణ్యం పొందిన తర్వాత వాటిని సమిష్టిగా వాస్తవ చేధనలో అమలుపరచడాన్నేమంటారు?

జ. బదిలీ దశ

71. అన్ని నైపుణ్యాలను సమన్వయ పరిచి, సమర్థవంతమైన బోధన జరిగేటట్లు విద్యార్థులు మరల తర్ఫీదు పొందడం సూక్ష్మ బోధనలో ఏ దశలో జరుగుతుంది?

జ. బదిలీదశ

72. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థిలో కొన్ని అవసరమైన బోధనా నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని చెప్పిన విద్యావేత్త?

జ. అల్లెన్

73. ఏ సంవత్సరంలో ఎలెన్, రేయాన్ అనే స్టాన్ఫర్డ్ యూనివర్సిటీ విద్యావేత్తలు 14 బోధనా నైపుణ్యాలను గుర్తించారు?

జ. 1969లో

74. 1969లో పద్నాలుగు బోధనా నైపుణ్యాలను గుర్తించిన విద్యా వేత్తలు?

జ. స్టాన్ ఫర్డ్ యూనివర్సిటీ ఎలెన్, రేయాన్

75. కాలిఫోర్నియాలోని పశ్చిమ ప్రయోగశాలలో ఎన్ని నైపుణ్యాలను గుర్తించారు?

జ. 18

76. పాఠ్యాంశ పరిచయ నైపుణ్యం ఎప్పుడూ దేనిపై ఆధారపడి ఉంటుంది?

జ. విద్యార్థుల ప్రవర్తనపై

77. నల్లబల్లను శుభ్రం చేసేటప్పుడు ఏ విధంగా శుభ్రం చేయాలి?

జ. పై నుంచి కిందకి

SAKSHI